
సిద్దిపేట : పట్టణంలోని భారత్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజులారాజనర్సు


సిద్దిపేట : మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డికి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న దొమ్మరి కుల సంక్షేమ సంఘం నాయకులు


సిద్దిపేట అర్బన్ : రంగధాంపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ వంగ నాగిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

## సిద్దిపేట ప్రజలే హరీశ్‌రావుకు

# బలం.. బలగం

- మంత్రి హరీశ్‌రావుకు అండగా నిలుద్దాం
- నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారం
- గ్రామాల్లో కొనసాగుతున్న ఏకగ్రీవ తీర్మానాలు

సిద్దిపేట ప్రజలే తన బలం.. బలగం.. సిద్దిపేట ప్రజలే తన కుటుంబంగా భావించే గొప్ప నాయకుడు బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్నారు. గురువారం నియోజకవర్గంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు.

-నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 16


చిన్నకోడూరు : ఎల్లాయిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నారాయణరావుపేట : ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


సిద్దిపేట : ఇస్త్రీ చేస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి


సిద్దిపేట టౌన్ : సీఎం కేసీఆర్ ముడోవ సారి ముఖ్యమంత్రి కావాలని, మంత్రి హరీశ్‌రావు లక్షన్నర మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల


సిద్దిపేట రూరల్ : రాంపూర్‌లో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవీరామచందర్‌రావు


సిద్దిపేట రూరల్ : రాంపూర్ ప్రచార ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు


నంగునూరు : రాంపూర్‌లో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న నాయకులు

## మంత్రి హరీశ్‌రావు ఎన్నికల ఏజెంట్‌గా

# జి.మోహన్‌లాల్ నియామకం

సిద్దిపేట, నవంబర్ 16 : సిద్దిపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి హరీశ్‌రావు ఎన్నికల ఏజెంట్‌గా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సీనియర్ నాయకుడు గజంబికార్ మోహన్‌లాల్‌ను నియమించారు. హరీశ్‌రావు ఎన్నికల ప్రచారంలో ఉన్న నేపథ్యంలో అభ్యర్థి తరపున ఏజెంట్‌గా నియమించుకునే అవకాశం ఉంటుంది. ఈ మేరకు హరీశ్‌రావు మోహన్‌లాల్ పేరును రిటర్నింగ్ అధికారికి ప్రతిపాదన పంపగా, నియామకానికి ఆమోదం తెలుపడంతో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మంత్రి ఎన్నికల ఏజెంట్ మోహన్‌లాల్ వ్యవహరించనున్నారు.



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# అబ్జర్వర్ల సమక్షంలో రెండో విడత అధికారుల ర్యాండమైజేషన్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 16 : సిద్దిపేట కలెక్టరేట్‌లో గురువారం ఎన్నికల అబ్జర్వర్ల సమక్షంలో కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆధ్వర్యంలో పోలింగ్ అధికారుల రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. జిల్లాలో పోలింగ్‌లో పాల్గొనే 5,061 మంది ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్, అదర్ ప్రిసైడింగ్ అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ చేసి నియోజకవర్గాలకు కేటాయించారు. రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియలో హుస్నాబాద్, సిద్దిపేట నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ ఎస్.భోజ్, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ మన్మోహన్ ప్రసాద్, జిల్లా పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ భూటియా, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల వ్యయ పరిశీలకుడు వెంకటేశ్‌బాబు పాల్గొన్నారు.

## యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

**వేలం కోసం బహిరంగ ప్రకటన**
**తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది : **27 నవంబర్ 2023**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

| క్ర. సం. | బ్రాంచ్ పేరు | వినియోగదారు పేరు | రుణ ఖాతా నం. | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | జహీరాబాద్ | వడ్ల కుమార్ | XXXXXXXXXX0501 | 204973 | 29-సెప్టెంబర్-23 | 60.500 | 52.500 |
| 2 | జహీరాబాద్ | గుండు సుధాకర్ | XXXXXXXXXX4155 | 177378 | 27-జూన్-23 | 47.700 | 44.000 |
| 3 | సిద్దిపేట | తూముల చందు | XXXXXXXXXX5221 | 122685 | 25-ఆగస్టు-23 | 37.150 | 32.450 |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

**అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**